Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
http://www.suryavastavam.in

గురువారం | 27 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 23
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



ప్రతిపక్ష నేత హెూదాలో రాహుల్ గాంధీ

# లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా







- మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు
- అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ జూన్ 26 (సూర్య వాస్తవం) : లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరపున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరపున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) 2లో

# సామాన్యుల ప్రభుత్వం.. సరికొత్త పాలన నా విధానం



-రానున్న రోజుల్లో కుప్పంలో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

కుప్పం, సూర్య వాస్తవం : పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం... పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తామన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు...ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉండబోతుందని సిఎం అన్నారు. 2లో

## ఐదేళ్ల వైసీపీ పాలనలో మీరు పడ్డ కష్టాలన్నీ నాకు గుర్తున్నాయి: చంద్రబాబు నాయుడు

3లో



## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో మిగిల్చింది రూ.7 కోట్లు మాత్రమే

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్



అమరావతి, జూన్ 26 (సూర్య వాస్తవం) :2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ విస్తుపోయారు. బుధవారంనాడు మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్ కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు అంశంపై చర్చించారు. 2020-21లో రూ.728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ.508 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదు అయింది. దీనిపై వివరణ ఇవ్వాలని, నిధులు ఎటు వెళ్ళాయి, ఏం చేశారో సవివరంగా పేర్కొనాలని ఉప ముఖ్యమంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు అందించింది. రూ.46 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ.239 కోట్లు నిధులు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ మిగిలినవి రూ.7.04 కోట్లు మాత్రమే. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమయితేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని ఉపముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకువచ్చారని అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర ఏర్పాటైందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించకుండా- ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ అని తెలిపారు.

## దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు 3లో

- రాష్ట్ర రోడ్లు భవనాలు, ఐఅండ్ ఐ శాఖామాత్యులు బిసి జనార్ధన్ రెడ్డి



## రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం... 3లో

- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవిన్యూ సేవలు 3లో

-రాష్ట్ర శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్



## నా మిత్రుడు చంద్రబాబుతో కలిసి పని చేస్తా: మోదీ



విజయవాడ జూన్ 26 (సూర్య వాస్తవం) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని బుధవారం దిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లూ రాష్ట్రంలో, కేంద్రంలో తెదేపా, భాజపా కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.

# దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు

## – రాష్ట్ర రోడ్లు భవనాలు, ఐఅండ్ ఐ శాఖామాత్యులు బిసి జనార్ధన్ రెడ్డి



అమరావతి, జూన్ 26 (సూర్య వాస్తవం) :రాష్ట్రంలో దెబ్బతిన్నఆర్అండ్బి రహదారులకు యుద్ద ప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి గుంతలు లేని రోడ్లుగా చేయడమే తక్షణ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు,పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బిసి జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల వేద ఆశ్వీర్వచనాల మధ్య పూజా కార్యక్రమం అనంతరం ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2014-19లో ఆర్ అండ్ బి శాఖకు బడ్జెట్లో రూ.14 వేల 970 కోట్ల రూపాయలు కేటాయిస్తే రూ.12 వేల 64 కోట్లు అనగా 80 శాతం ఖర్చు చేసి రోడ్లను బాగు చేయడం జరిగిందన్నారు.అదే గత ప్రభుత్వ హయాం 2019-24లో ఆర్ అండ్ బి కి రూ.19వేల 428 కోట్లు బడ్జెట్ ల్లో నిధులు కేటాయించి కేవలం రూ.9 వేల 15 కోట్లు అనగా 46శాతం మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.అంతేగాక గత ప్రభుత్వంలో జరిగిన రూ.2 వేల 261 కోట్లకు బిల్లులు చెల్లించ లేదని దానివల్ల పనులు చేసినా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుతం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మంత్రి జనార్ధన రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 8164 కి.మీల జాతీయ రహదార్లు,12,653 కి.మీల రాష్ట్ర రహదార్లు, 27,062 కి.మీల ముఖ్య జిల్లా రహదార్లు,5663 గ్రామీణ రహదార్లు కలిపి మొత్తం 53వేల 542 కి.మీల రహదార్లు ఉండగా వాటిలో 45,378 కి.మీలు రాష్ట్ర పరిధిలోనే ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు.గత ఐదేళ్ళలో తగినన్నినిధులు మంజూరు చేయని కారణంగా రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడం గుంతలు పూడ్చుడం జరగలేదని అన్నారు.రహదారుల ప్రాధాన్యాన్ని బట్టి ప్రతి 5 సంవత్సరములకు ఒక్కసారి రోడ్లకు ఒక లేయరు తారుతో ప్రత్యేక మరమత్తుల క్రింద చేయడం జరగాల్సి ఉందని గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయని కారణంగా సుమారుగా 22,007 కిలోమీటర్లు రోడ్లకు ప్రత్యేక మరమత్తులు చేయవలసి ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం దాదాపు 9080 కిలోమీటర్ల రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని తక్షణం 8161 కిలోమీటర్లు ప్రధాన జిల్లా రహదార్లు,3340 కిలోమీటర్ల రాష్ట్ర రహదార్లు ప్రత్యేక మరమత్తులకై ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు.దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తులు చేపట్టి రోడ్లలో గుంతలు లేకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.జిల్లా అధికారులు నుండి గుంతలను పూడ్చుటకు మరియు అత్యవసర మరమత్తు లకు రూ. 284 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయని మంజూరుకు పరిశీలన చేస్తున్నట్టు మంత్రి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్ధిక సహాయంతో రూ.6400 కోట్లతో 2 ప్రాజెక్టులు మంజూరు కాగా దానిలో 70% న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణము మరియు 30% రాష్ట్ర ప్రభుత్వ వాటా.రూ.3014 కోట్లతో మొదటి ఫేజ్ క్రింద 13 ప్యాకేజీల్లో పనులు జరుగుతుండగా ఇప్పటి వరకూ రూ.510 కోట్ల పనులు జరిగాయని మంత్రి జనార్ధన్ రెడ్డి వెల్లడించారు.గత ప్రభుత్వం న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇచ్చిన అడ్వాన్స్ రుణమును సకాలంలో కాంట్రాక్టర్లకు చెల్లించక పోవడంతో పనులు మందకొడిగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సేతు బంధన్ పథకం కింద పది ఆర్వోబిల నిర్మాణానికి 592 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగినది.ఇందులో 5 అర్వోబిల నిర్మాణానికి 351 కోట్ల రూపాయలతో టెండర్ ప్రక్రియ పూర్తి చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఇతర శాఖలకు సంబందించిన 38 పనులు,24 న్యాయశాఖ భవనాలు రూ. 1079.44 కోట్లతో మంజూరు కాగా వాటిలో 1 ఆఫీసు భవనము,13 డిపోసిట్ పనులు,11 న్యాయశాఖ భవనములు పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు.ప్రైమరీ హెల్త్ సెంటర్లు నూతన భవన నిర్మాణము మరియు మరమత్తులకు సంబందించి 1203 పనులు రూ.875.36 కోట్లుకు మంజూరు కాగా 1051 పనులు పూర్తయ్యాయని మిగతా పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.యువ రాజ్,ఆర్ అండ్ బి ఇఎన్సిలు కె.నయీముల్లా,వేణుగోపాల్ రెడ్డి,సిఇలు శ్రీనివాసులు రెడ్డి, రామచంద్ర,వెంకటేశ్వరరావు,సుకన్య, బుచ్చిరాజు,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దాం...

## – ఉద్యోగ సంఘ నేతలతో రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, జూన్ 26 (సూర్య వాస్తవం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని నూతన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు సంపూర్ణంగా సహకరిస్తే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా వేగవంతమైన అభివృద్ధి సాధిస్తారని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి పదవి చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్, అసోసియేషన్ సభ్యులతో కలిసి బుధవారం మంత్రి నివాస గృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం ప్రస్తుతం ఒక ఆర్థిక అష్టదిగ్బంధన పరిస్థితుల్లో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల నుంచి వేగవంతమైన, పారదర్శక ఫలితాలు రావాలంటే ఉద్యోగులందరూ తమ శక్తి మేరకు విధుల నిర్వహణతో పాటు ఇతర అంశాలలో కూడా సహకరించాలన్నారు. ఇది ఉద్యోగులకు మేలు చేసే ప్రభుత్వమనే నమ్మకంతో గెలిపించిన ఉద్యోగుల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వంలో మీరు కోల్పోయిన హక్కులను పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అతి త్వరలోనే ఉద్యోగ సంఘాలకు శుభవార్తను చెప్పబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇటువంటి ప్రభుత్వానికి ఉద్యోగుల సేవలు ఎంతో కీలకమని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతిసారి స్నేహపూర్వకంగానే వ్యవహరించిందని పేర్కొన్నారు. అటువంటి పరిస్థితులే రానున్న రోజుల్లో కూడా ఉంటాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం, గౌరవం ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉద్యోగ సంఘాలకు ఎటువంటి అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్రంలో కుంటుపడిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా నిర్వహించడం కోసం ఉద్యోగులందరూ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తే రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలందరూ ఉపాధి, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల కల్పన వంటి కీలక అంశాలలో గణనీయమైన అభివృద్ధిని చూడబోతారని చెప్పారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు. ఒకవైపు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ మరోవైపు రాష్ట్రాన్ని సామాజికంగా, పారిశ్రామికంగా, ఆర్థికంగా ప్రగతి బాటలో పయనించేలా చేసి దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు సమష్టి కృషి అవసరమని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా ఎన్జీవో నేతలు మహమ్మద్ ఇక్బాల్, పి. రమేష్ , వి. సతీష్, రామకృష్ణ, ఎం రాజబాబు, దిలీప్, శివలీల, నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, షేక్ నజీరుద్దీన్, వేమూరి ప్రసాద్ , పి. మధుసూదన రావు, సత్యనారాయణ రెడ్డి, ఎన్టీఆర్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు అక్కిరాజు,నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధి, పి సాయిరాం పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ సాంబశివరావు,తదితరులతోపాటు ఏపీ ఎన్జీజీవో జేఏసీలో భాగమైన నాయకులు ఉన్నారు.

# ఐదేళ్ల వైసీపీ పాలనలో మీరు పడ్డ కష్టాలన్నీ నాకు గుర్తున్నాయి

## – కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



కుప్పం జూన్ 26 సూర్య వాస్తవం : వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు పడ్డ కష్టాలన్నీ తనకు గుర్తున్నాయని...కష్టపడి పని చేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కార్యకర్తలను నేతలను బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు నేతల, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు. కుప్పం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు బుధవారం సమావేశమయ్యారు. గత ఐదేళ్ల పనితీరును, ఎన్నికల్లో అవలంభించిన విధానాలపై చంద్రబాబు సమీక్షించారు. 2029 ఎన్నికలకు ఏ ప్రణాళికతో పనిచేయాలో నేతలు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...."8 సార్లు నేను కుప్పం నుండి ఎమ్మెల్యేగా గెలిచాను...గత ఐదేళ్లలో పాలనలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు ఏనాడూ చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బతీయాలని చూశారు...స్థానిక నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి, ప్రలోభాలకు గురిచేసి నాయకత్వాన్ని దెబ్బతీయాలని చూశారు. అయినా వారి ఎత్తులు సాగలేదు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నేను జిల్లా పర్యటనకు వస్తే జీవో-1 తెచ్చి రాకుండా అడ్డుకున్నారు...నిరసన తెలిపిన కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారు. అక్రమంగా 10 మందిని అరెస్టు చేసి 30 రోజుల పాటు జైల్లో పెట్టారు. ఇలా ఒకటని కాదు...అన్ని విధాలుగా ప్రయత్నించి కుప్పంలో టీడీపీని దెబ్బకొట్టాలని చూశారు. వాటన్నింటిని తట్టుకుని మీరు పని చేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నాటి ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు."నాపై రెండు గురుతర బాధ్యతలున్నాయి. ఒకటి కుప్పంను దేశంలోనే నెంబర్ -1 నియోజకవర్గంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడం...రెండు కుప్పంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం. మీరంతా ప్రజలతో మమేకమై బాగుండాలి...గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయెుద్దు. గత ప్రభుత్వానికి...మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి. మనమంతా క్రమశిక్షణ, బాధ్యతతో ఉండాలి. బాగా పని చేస్తే ఏ స్థాయి నాయకుడు అయినా...వారి ఇంటకి వెళ్లి నేనే అభినందనలు తెలుపుతా. నా చుట్టూ తిరగకుండా పార్టీపై దృష్టి పెట్టాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు, మంత్రులుగా చేసిన చరిత్ర మన టీడీపీకి ఉంది. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పూచి నాది." అని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవిన్యూ సేవలు

## -రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్



అమరావతి, జూన్ 26 (సూర్య వాస్తవం) ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజలకు మెరుగైన సేవలు అందజేయడంలో రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ద చూపాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రతి వ్యక్తికి జననం నుండి మరణం వరకూ పలు రకాల సేవలు అందజేయడంలో కీలక పాత్ర పోషించే రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు ఎంతో ఓర్పు, నేర్పుతో ప్రజలకు సేవచేయడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ ఉద్యోగులు అంతా గుర్తించాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై పలు ప్రాధాన్యతా అంశాల అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబందించి ప్రజలు ఎక్కువగా సమస్యలను, ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుంటుందన్నారు. అసలు ఎటు వంటి అంశాలు, సందర్భాల్లో ప్రజలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందనే విషయాన్ని రెవిన్యూ అధికారులు ముందుగానే గుర్తించి, వాటి శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన ఆదేశించారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్సు సెల్ ను కూడా ఏర్పాటు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా రెవిన్యూ శాఖలోని మంచి అనుభవం గల అధికారులు తగు సూచనలు, సలహాలు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అమలు చేయబడుచున్న డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరనైజేషన్ ప్రోగ్రాం, రీ సర్వే, రీసర్వే గ్రామాల్లోని ఫైనల్ రికార్డుల స్థితిగతులు, న్యూ సిటిజన్ సర్వీసెస్ అమలు, రెవిన్యూ అధికారులకు అందజేసే సర్వే శిక్షణ, కుల ధృవీకరణ పత్రాల సత్వర జారీకై అనుసరిస్తున్న విధి విధానాలు మరియు ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పలు ముఖ్యమైన ఫైల్స్ స్థితి గతులు తదితర అంశాలపై సీసీఎల్ఏ జి సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, సీసీఎల్ఏ జి సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ తదితరులతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుంది



అమరావతి, జూన్ 26 (సూర్య వాస్తవం) : ముఖ్యమంత్రినారా చంద్ర బాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. రాష్ట్ర సచివాలయం మూడవ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, గ్రామ సచివాలయ, వాలంటీర్ల శాఖ మంత్రిగా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి గారు అప్పగించిన ప్రజా సంక్షేమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.ప్రకాశం జిల్లా శింగరాయ కొండలో ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయల సంస్థ ఆధర్యంలో నడపబడుచున్న డా. బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్స్ గ్రూప్ సి.ఈ.సి (80 సీట్స్) తోపాటు ఎం.పి.సి 40 సీట్స్, బైపీసి 40 సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ, పైలట్ ప్రాజెక్ట్ క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాల కు సరఫరా చేయబడిన కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు మొదలగు సామగ్రి తాజాగా విద్యార్థులకు అందించేందుకు అనువుగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ను మంజూరు చేస్తూ, అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్ పై మంత్రి సంతకాలు చేశారు. ఈ రెండు పైలట్ ప్రాజెక్టుల ఫలితాల ఆధారంగా రాష్ట్రమంతా వీటిని విస్తరింప చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. షెడ్యూలు తెగలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయడంలో సాంఘిక సంక్షేమ శాఖ నోడల్ శాఖగా పనిచేస్తుంది అని ఆగిపోయిన ఫీజు బకాయిలను చెల్లించడానికి బడ్జెట్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. వయో వృద్ధుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, గ్రామ వార్డు, సచివాలయాల ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కె. హర్ష వర్ధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేశారు.

## హైదరాబాద్ పర్యటనకు వచ్చిన 10 దేశాల మీడియా ప్రతినిధులు



హైదరాబాద్ జూన్ 26 (సూర్య వాస్తవం) : తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెస్తున్న పర్యాటక, సాంస్కృతిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలను సందర్శించటానికి 21 మంది విదేశీ మీడియా ప్రతినిధులు మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్నారు. వారికి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, ప్రోటోకాల్ విభాగం అధికారులు స్వాగతం పలికారు. ఈస్ట్ ఆసియా, యూరేసియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతనీలోని జార్జియా, ఆర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్క్మెనిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, మంగోలియా, కజకిస్థాన్ దేశాలకు చెందిన ప్రముఖ మీడియా ప్రతినిధులు 4 రోజుల పర్యటనకు వచ్చారు. పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, శిల్పారామం, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, స్కై రూట్ ఎయిరో స్పేస్ సెంటర్, టి- హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ , రామోజీ ఫిల్మ్ సిటీ లను ఈ మీడియా బృందం సందర్శిస్తునీది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీ డిప్లొమసి డివిజన్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

## రామగుండంలో ఉచితంగా ఎర్రచందనం మొక్కల పంపిణీ



హైదరాబాద్ జూన్ 26 (సూర్య వాస్తవం) : స్థానిక రామగుండం కార్పొరేషన్ , ఒకటవ డివిజన్ , విలేజ్ రామగుండంలో కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా బంగారు కలపగా పేరు గాంచిన ఎర్రచందనం మొక్కలను బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 150 కుటుంబాలకు ఇంటికి రెండు మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ సంస్థ ద్వారా మిత్రులు లాటుకూరి క్రాంతి కుమార్, చెన్నూరి నాగరాజుల సహకారంతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ ఎర్రచందనం మొక్కల పంపిణీ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని, రామగుండం నియోజకవర్గంలో మొత్తం 50,000 కుటుంబాలకు, మొదటి విడతలో 10,000 కుటుంబాలకు ఉచితంగా ఇంటికి రెండు ఎర్రచందనం మొక్కలను ఇచ్చి, వారికి బయ్ బ్యాక్ అగ్రిమెంట్ ఒక్కో మొక్కకు రూపాయలు 4,50,000/- అనగా రెండు మొక్కలకు మొత్తం తొమ్మిది లక్షల రూపాయలు అగ్రిమెంట్ ఇస్తున్నామని, ప్రజలు మొక్కలను ఉచితంగా తీసుకొని మంచిగా చూసుకోని , మొక్కలను కాపాడాలని, వచ్చే డబ్బులు పిల్లల ఉన్నత చదువులకు, అమ్మాయి వివాహానికి, లేదా వృద్ధ వయసు వచ్చే సరికి ఈ డబ్బులు ఎంతగానో ఉపయోగ పడతాయని" అన్నారు. అనంతరం మొక్కల సంరక్షకులు ముక్కు నర్సయ్యను నాయకులు బద్రి రాజు షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రిరాజు, గ్రామస్తులు మంథని నరేష్, మహ్మద్ అబ్దుల్ ఖలీల్, మామిడి భీమయ్య, అనురాధ, స్రవంతి, స్వప్నలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న ఐదుల రోజుల పాటు తెలంగాణాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు

హైదరాబాద్ జూన్ 26 (సూర్య వాస్తవం) : తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లల్లో రానున్న ఐదుల రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఈరోజు సాయంత్రం, రేపు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. హైదరాబాద్ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్టంలోని మిగతా అన్ని జిల్లాలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## కళాకారులకు ఉచితం



తాడేపల్లిగూడెం జూన్ 26 (సూర్య వాస్తవం) : తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తాను మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కాలంలో కాలనీ నాలుగో వార్డ్ లో నిర్మించిన అమ్మ కళ్యాణ మండపం ఇప్పుడు అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దారు. వివాహాలు పుట్టినరోజులు ఇతర శుభకార్యాలకు ఇతర సేవా కార్యక్రమాలకు ఈ కళ్యాణ మండపని ఉపయోగించుకోవచ్చు. ఈ కళ్యాణ మండపంలో కళాకారులకు వారి కార్యక్రమాలకు ఉచితంగా ఈ కళ్యాణ మండపం అందజేస్తారు. ఎటువంటి అద్దె లేకుండా ఈ కళ్యాణ మండపాన్ని ఉపయోగించుకోవచ్చు. స్లీపింగు ఇతర క్లీనింగ్ ఖర్చులు మినహా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో వీకర్స్ కాలనీలో ప్రాంత వాసులకు ఈ కళ్యాణమండపం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. గత కొద్ది నెలలుగా సరైన పాలన లేకుండా బూజు పట్టి మూల పడింది. వార్డు మాజీ కౌన్సిలర్ పట్నాల రాంపండు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కళ్యాణ్ మండపాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.

# యువత మత్తు జోలికి వెళ్లొద్దు

## -అవగాహన ర్యాలీలో మంథని సిఐ వెంకటేశ్వర్లు




మంథని జూన్ 26 (సూర్య వాస్తవం) : యువత మత్తు జోలికి వెళ్లకూదని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవగాహన ర్యాలీలో మంథని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డే పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం మంథని పట్టణంలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై వెంకటకృష్ణ పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలు డ్రగ్స్ కు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని వాటిని నిర్మూలించేందుకు అందరూ సహకరించాలని మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని గ్రామాల్లో అనేకమంది యువత డ్రగ్స్ సేవించి చెడు మార్గం పడుతున్నారని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్బంగా యువత డ్రగ్స్ మాయలో పడి తమ విలువైన జీవితాన్ని వృథా చేసుకోకూడదని ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. యువత మత్తుపదార్థాలకు అలవాటు పడితె వెంటనే దూరంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు సైతం కలగడం, వ్యక్తులు తమను తాము గాయపరచుకోవడంతో పాటు ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల అత్యాచార యత్నాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందించారు డ్రగ్స్ పై నిర్వహించిన వ్యాసరచనము లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు), విద్యార్థులు, మైనార్టీ, గిరిజన గురుకుల విద్యార్థినిలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, భారీ ఎత్తున యువత, పోలీస్ సిబ్బందిపోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజిని పరిశీలించిన అధికారులు

భూపాలపల్లి జూన్ 26 (సూర్య వాస్తవం) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీని ఇంజనీరింగ్ చీఫ్ బృందం పరిశీలించారు.నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆదేశాల మేరకు ఈఎన్సీ అనిల్ కుమార్ నేతృత్వంలో సి డి ఓ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఆరుగురు సభ్యుల బృందం కలిసి మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.బ్యారేజి పై కుంగిన వంతెన, ఏడవ బ్లాక్ లో దెబ్బతిన్న పియర్స్ ను పరిశీలించి, కుంగుబాటు గల కారణాలను అడిగి ,వాటి యొక్క ఫుటేజీలను సేకరించారు.ఇటీవల ఏర్పడిన బోరియా ప్రాంతం మరియు కుంగిన పియర్స్, గేట్ల స్థితిగతులను క్షుణంగా పరిశీలన చేసి వాటి ఫుటేజీలను సేకరించారు. మేడిగడ్డ బ్యారేజీ ఎగువ, దిగువ ప్రాంతంలో ఉన్న తాజా పరిస్థితులను పరిశీలించారు. బ్యారేజ్ లోని 15 నుంచి 21 వ పియర్ల, గేట్ల వద్ద ఇసుక మేటలను అధికారులు తొలగించారు. గేట్ల రిపేరు పనులను పరిశీలించారు.20,21 పియర్ల మధ్య లో యంత్రాల ద్వారా కౌంటింగ్ పనులను చేస్తున్నారు. భూగర్భంలో ఎంతవరకు ఇసుక నిలువలు ఉన్నాయో ఈ కౌంటింగ్ ద్వారా తెలుస్తుందని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.బ్యారేజీ దిగువన నీటి ప్రవాహాన్ని తట్టుకునే విధంగా సిసి బ్లాక్లో పనులు జరుగుతున్నాయి.బ్యారేజీ పిల్లర్ల దిగువన ఉన్న స్టీమ్ వాల్ కొట్టుకుపోకుండా ఉండేందుకు డ్రిల్లింగ్ చేసి కాపర్ షీట్లను భూమిలోకి పంపుతున్నారు.సీట్ల వెనుక భాగంలో సీసీ పనులను చేస్తున్నారు.ఉబికి వస్తున్న నీటిని భారీ యంత్రాల సహాయంతో తోడేస్తున్నారు.మొత్తానికి అయితే ఈ వర్షాకాలం సీజన్ మొదలు కాకముందే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్ డి ఎస్ ఏ అధికారులు ఇంజనీరింగ్ అధికారులకు, నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి అధికారులకు సూచించారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల జూన్ 26 (సూర్య వాస్తవం) : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా కొత్త బస్ స్టాండ్ నుంచి సమీకృత కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం కలెక్టరేట్ ఐ.డి.ఓ.సి. హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ రవాణా అంశాలపై జిల్లా సంక్షేమ శాఖ రూపొందించిన ప్రచార పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అన్ని వర్గాలు ప్రయత్నం చేయాలన్నారు. బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు చెప్పారు.మాదక ద్రవ్యాల వినియోగం, దుష్ప్రభావాలపై జిల్లా వైద్యాధికారి సమియోద్దీన్ వివరించారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చడానికి పోలీసు అధికారులకు ఆదేశాలివ్వడంతో నియంత్రణ కు అవకాశం ఉందన్నారు.మత్తు వదలరా,ఆ మత్తులో పడితే గమ్మత్తుగా చిత్తవుదువురా అనే పాట పాడుతూ మత్తు పదార్థాల బారిన యువత పడకుండా జాగ్రత్తలను వివరించారు.సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా సంక్షేమ అధికారి బి. వాణిశ్రీ,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సి.సి.ఎస్.సీ.ఐ.లక్ష్మి నారాయణ,ఆబ్కారీ సీఐ.సర్వేశ్వర్,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆశోక్ ,నారాయణ,బీసీ సంక్షేమ అధికారి సాయిబాబా, సఖి సీఈ.ఈ.ఓ.జాన్సన్,తోపాటు రాంచంద్రం, వివిధ శాఖల అధికారులు ,అంగన్వాడీ టీచర్లు,వైద్య ,పోలీసు సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

పెద్దపల్లి జూన్ 26 (సూర్య వాస్తవం) : మాదక ద్రవ్యాలతో సహా ఇతర చెడు అలవాట్లకు పూర్తి స్థాయిలో దూరంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భం గా ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల మన ఆరోగ్యం పాడవడంతో పాటు చట్టప్రకారం శిక్షార్హులమవు తామని అన్నారు. గంజాయి, డ్రగ్స్, మొదలగు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి చిన్నతనం నుంచి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. చిన్న వయస్సులో పిల్లలు, యువకులు కొత్త అలవాటు ట్రై చేద్దాం అనే ఉద్దేశంతో మాదక ద్రవ్యాల వినియోగం ప్రారంభిస్తారని, ఒకసారి మాదకద్రవ్యాలు అలవాటైతే దానికి బానిసలుగా మారుతారని అదనపు కలెక్టర్ తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను పోషించాలని, మాదక ద్రవ్యాలను వినియోగిస్తున్న వారి సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థల్లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది విద్యార్థులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థుల ప్రవర్తనను గమనించి ఏదైనా తేడా అనిపిస్తే వెంటనే అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వాలని, మాదకద్రవ్యాల అంశం చాలా కీలకమైన అంశమని ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థుల జీవితాలను నాశనం చేసే అవకాశం డ్రగ్స్ కు ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఆరు స్కాములు చేసింది :ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి

హైదరాబాద్ జూన్ 26 (సూర్య వాస్తవం) : మంత్రి పొన్నం ప్రభాకర్ తనకు లీగల్ నోటీసులు పంపారని బిఆర్ఎస్ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి తెలిపారు. వెంకటేశ్వరస్వామి గుడికి వచ్చి పొన్నం ప్రమాణం చేయాలని తాను సవాల్ చేశానన్నారు. ఫ్లైయాష్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ వెంకటేశ్వరస్వామి గుడిలో ప్రమాణం చేద్దామని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మంగళవారం తన స్వగ్రామంలో దేవుడి సాక్షిగా ప్రమాణం చేశానని, పొన్నం రాలేదంటే అవినీతి చేసినట్టు అర్థమవుతోందన్నారు. బ్లాక్ బుక్‌లో మొదటి పేరు మంత్రి పొన్నం ప్రభాకర్‌దేనని కౌశిక్ రెడ్డి ప్రకటించారు. కెసిఆర్ అధికారంలోకి రాగానే పొన్నం ప్రభాకర్ తిన్న వంద కోట్ల అవినీతి కక్కిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు స్కాములు చేసిందని, కానీ ఆరు గ్యారెంటీలు మాత్రం అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులకు మంత్రులకు మళ్లీ బ్లాక్ డేస్ రాక తప్పదని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రత్తి పంటలో తెల్ల దోమ, పచ్చ దోమలను రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### -మండల వ్యవసాయ అధికారి

సి.బెళగల్ జూన్ 26 (సూర్య వాస్తవం) :సి.బెళగల్ మండలంలోని ఈర్లదిన్నె , బ్రాహ్మణ దొడ్డి గ్రామాలను మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ సందర్శించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించడం జరిగినది. పత్తి పంటలో ప్రస్తుతం పాటించవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేశారు .తెల్ల దోమ ,పచ్చ దోమ ఉధృతికి ఒక లీటర్ నీటికి ఒక ఎంఎల్ ,క్లోరోపైరీఫాస్ మరియు అసిపేట్ మరియు 5 ఎం ఎల్ వేప నూనె కషాయము పిచికారి చేసుకోవలసిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



పత్తికొండ జూన్ 26 (సూర్య వాస్తవం) : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పత్తికొండ పట్టణంలో డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సూచనలతో పత్తికొండ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) స్టేషన్ సీఐ స్వర్ణలత శెట్టి, తన సిబ్బందితో కలసి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా విద్యార్థులతో స్కూల్ నుంచి స్థానిక పత్తికొండ నాలుగు స్తంభాల వరకు ప్రత్యేక అవగాహన బ్యానర్లు ప్రదర్శించారు . అలాగే ఎస్ఈబీ పరిధి మండలాల్లో ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించిన, వాడిన, నాటు సారా తయారు చేసిన తెలియజేయాలని సిఐ కోరారు. ఇందుకు భిన్నంగా ఎవరు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లెక్చరర్లు,, టౌన్ సీఐ మురళీమోహన్, ఎస్సై వెంకటేశ్వర్లు, (ఎస్ఈబీ) స్టేషన్ ఎస్ఐ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరదలపై కన్నేసినందుకు హత్య

హైదరాబాద్, జూన్ 26 (సూర్య వాస్తవం) : తన మరదలిపై కన్నేశాడని తన మిత్రులతో కలిసి యువకుడిని అతి దారుణంగా హత్య చేశారు. సికింద్రాబాద్ బేగంపేటలోని పాటి గడ్డలో ఈ దారుణం చోటు చేసుకుంది. పాటిగడ్డకు చెందిన ఉస్మాన్ అనే యువకుడు స్థానిక యువతిని ప్రేమిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న యువతి బావ అజజ్.. తన మరో ముగ్గురు మిత్రులతో కలిసి యువకుడిని హత్య చేశాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. స్థానిక పాటి గడ్డలో రాత్రి సమయంలో ఆ యువకుడిని ఈ నలుగురు నిందితులు కలిసి అడ్డగించారు. అలా నలుగురు కలిసి అతనిపై కత్తులతో దాడి చేసి విచక్షణారహితంగా చంపేశారు. అతని ప్రాణం పోయిన తర్వాత నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయారు. హత్య జరిగిన ప్రాంతాన్ని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తోపాటు పలువురు పోలీసు ఉన్నత అధికారులు పరిశీలించారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు పాల్పడిన అజజ్, ఫిరోజ్, సాహిల్, రెహన్ ను పోలీసులు అరెస్టు చేశారు. హత్య గురించి విచారణ చేస్తున్నారు.

## రామగుండంలో థర్మల్ ప్లాంట్

హైదరాబాద్, జూన్ 26 (సూర్య వాస్తవం) : రామగుండంలో 62.5 మెగావాట్ల ఆధునిక థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని, తద్వారా ఎన్నికల హామీని పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు, రాష్ట్రంలో విద్యుత్ కొరతను అధిగమించేందుకు రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న హామీని పూర్తి చేయాలని వారంతా కోరగా డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. నిజాం కాలంలో నిర్మించిన చారిత్రాత్మకమైన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ ను తిరిగి నిర్మిస్తామన్నారు. పిట్ హెడ్ ప్లాంటును సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించేందుకు అన్ని రకాల చర్యలు చేపడతామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎంకు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, రాజ్ ఠాగూర్ సింగ్, విజయ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య వాస్తవం
గురువారం 27-06-2024

# ఆర్బికే సిబ్బంది నియామకాలలో గోల్ మాల్

## –గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్ డిమాండ్



కడప బ్యూరో సూర్య వాస్తవం : గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్బీకే నియామకలలో గోల్ మాల్ జరిగిందని దస్త్రం గల్లంతు చేశారని తక్షణమే విచారణ చేపట్టాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్లో ఏవో విజయ్ కుమార్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ నాటి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకే) సిబ్బంది నియామాకాల్లో అప్పట్లో అనేక ఆరోపణలు, విమర్శలు వచ్చాయన్నారు. కడప వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆర్బీకే సిబ్బంది నియామకానికి సంబంధించిన దస్త్రం మాయం కావడం వెనకాల వైసీపీ నేతల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 623 ఆర్బీకేల్లో సిబ్బంది నియామకాలు జరిగాయన్నారు. సచివాలయాల్లో వ్యవసాయ, ఉద్యాన, మత్స్య సహాయకులుకుగా నియమితు లైన వారిలో ఒకరు ఆర్బీకేలో ఉంటారన్నారు. ఉద్యోగంలో చేరిన అనంతరం కొంతకాలానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల వారీగా సిబ్బంది సీనియారిటీ నమోదు చేయాల్సి ఉండగా, అన్ని జిల్లాల్లోని ఆర్బీకే లో ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఆ ప్రక్రియలో కడప జిల్లాలో సీనియార్టీ ప్రకారం నమోదు చేయడానికి సిబ్బంది వ్యవసాయశాఖ ఉన్నతాధికారిని కలిస్తే ఆ దస్త్రం కనబడడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అప్పటి నిబంధనలను అనుసరించి రోస్టర్ మేరకు నియామకాలు జరిగాయా? లేక ఒత్తిళ్లకు, తాయిలాలకు తలొగ్గి అర్హులకు అన్యాయం చేశారా? రోస్టర్ లో మార్పులు, చేర్పులు చేసి అర్హులకు అన్యాయం చేశారని అక్రమ మార్గంలో నియమించారని దస్త్ర మాయంపై విచారణ జరిపాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డి సాయి పాల్గొన్నారు.

# ఎన్నికల నిధులు అవకతవకల పై విచారణ జరపాలి

## –ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి



పోరుమామిళ్ల సూర్య వాస్తవం: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహణ నిమిత్తం బద్వేలు నియోజకవర్గానికి కేటాయించిన ఎన్నికల నిధుల వినియోగంలో జరిగిన అవకతవకలు,ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ,ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజన వసతి, రవాణాసౌకర్యాలు, కనీస వసతులు కల్పించవలసి ఉందన్నారు. కానీ బద్వేలు నియోజకవర్గ ఫెలిసిటేషన్ కేంద్రంలో మాత్రం నిబంధనలకు నీళ్లు వదిలి సరియైన సౌకర్యాలు కల్పించకుండా, ఎన్నికల సిబ్బందిని నానాయాతనలు పడేలా చేశారన్నారు. రిజర్వులో ఉన్న వంద మందికి పైగా మహిళా టీచర్లను గురించి పట్టించుకోకుండా,వారికి ఎటువంటి రెమ్యునరేషన్ కానీ,భోజనవసతి కానీ కల్పించకుండా వదిలేస్తే,రాత్రి వేళల్లో వారు పడన కష్టాలు అన్నీఇన్నీ కావన్నారు. కనీసం రిజర్వులో ఉన్నవారికి డ్యూటీ సర్టిఫికెట్ కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి ప్రజాధనాన్ని కాపాడడంతో పాటు, రిజర్వు సిబ్బందికి రెమ్యునరేషన్ చెల్లించడంతో పాటు, డ్యూటీ సర్టిఫికెట్లు అంద జేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్రకౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి,రామక్రిష్ణారెడ్డి,సీనియర్ నాయకులు బాలరాజు, వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, జనార్ధన్ శెట్టి,జిల్లానాయకులు శ్రీనివాసులు, గురయ్య, కస్తూరి శ్రీనివాసులు, మండలనాయకులు రవీంద్రబాబు, పుల్లయ్య, వెంకటరెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

# కోటంక సుబ్రమణ్యేశ్వర దేవాలయంలో చోరిని 5 రోజుల్లో చేధించిన పోలీసులు

**• నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు... • 16.261 కిలోల వెండి ఆభరణాలు, తదితరాలు స్వాధీనం చేసుకున్న గార్లదిన్నె , సిసిఎస్ పోలీసులు • తాళాలు పగులగొట్టి... చోరీ చేసి...**






అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : ఈనెల 20 తేదీ రాత్రి... గార్లదిన్నె మండలం కోటంక గ్రామ సమీపములో వెలసిన శ్రీ గుంటి సుబ్రమణ్ణేశ్వర స్వామి దేవాలయం తాళాలు పగులగొట్టి స్వామి వారికి చెందిన సుమారు 16 కేజీల వెండి ఆభరణములు, 8 తులాల బంగారు ఆభరణములు మరియు రెండు హుండీలు పగులగొట్టి రూ.15000/- నగదు ను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. అలాగే సి.సి కెమెరాలకు సంభందిచిన హార్డ్ డిస్క్ ను కూడా ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన మొత్తము సొత్తు విలువ రూ.16,55,000/- ఉంటుందనీ ఈ చోరీ ఘటనపై గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్ట్ అయిన నిందితుల్లో .. 1) సి. పవన్ కుమార్,. వయస్సు 29 సం ,, లు, తురకలపట్నం గ్రామం, రొద్దం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా 2) ఆవుల రాము ఏ యెరికల రాము వయస్సు 50 సం., ఎంఎంఎస్ మీదికి తండా, సి కె దిన్నె మండలం, కడప జిల్లా 3) వెంకట రమణ వయస్సు 47 సం.,కొత్త మదరమ్ గ్రామం, ఒంటిమిట్ట మండలం కడప జిల్లా 4) ఇ. శ్రీనివాసులు, వయస్సు 35 సం., బాల కృష్ణ నగర్, కడప టౌన్ నిందితుల గత నేర చరిత్ర పరిశీలిస్తే ప్రస్తుతం అరెస్టయిన ముఖ్య నిందితుడైన సి.పవన్ కుమార్ కర్నాటక లోని కోలాల, కొరటగేరీ, పట్టణాయక్ హళ్లి, కడప జిల్లా లింగాల, సిద్దవటం పోలీసు స్టేషన్లలో దేవాలయాల దొంగతనాల కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఆవుల రాముపై ప్రకాశం జిల్లా మర్రిపాడు పోలీసుస్టేషన్ లో గంజాయి కేసు ఉందనీ తెలిపారు.

స్వాధీనం చేసుకున్నవి : సుబ్రమణ్యేశ్వర స్వామి మూల విరాట్ కు ధరింపజేసే రూ. 13 లక్షల విలువ చేసే 16.261 కేజీల వెండి ఆభరణాలు, నాలుగు బంగారు తాళిబొట్లు, రెండు ద్విచక్ర వాహనాలు, నగదు రూ.2500/-, నేరానికి ఉపయోగించిన ఐరన్ రాడ్, కట్టర్, కట్టింగ్ ప్లేయర్ మరియు క్యాటర్ బాల్ , సి . సి కేమరాల హార్డ్ డిస్కు స్వాధీనం చేసుకున్నారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలతో దర్యాప్తు తీవ్రం... ఛేదింపు : ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని... వెంటనే ఛేదించాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి పర్యవేక్షణలో శింగనమల సీఐ శ్రీధర్, సీసీఎస్ సిఐ ఇస్మాయిల్, గార్లదిన్నె ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పడి కేసును చేదించారు.

నిందితుల అరెస్ట్ :- జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు అహర్నిశలు శ్రమించి సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి దొంగతనము చేసిన నిందితులను బుదవారం ఉదయం అరెస్ట్ చేశారు.

ప్రశంస :- చోరీ జరిగిన ఐదు రోజుల్లో కేసును ఛేదించి చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేసి చోరి సొత్తును స్వాధీనం చేసుకొన్న సి.ఐ లు శ్రీధర్, ఇస్మాయిల్, ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో ఫిరోజ్ సాహెబ్, .దివాకర్, ప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్ దేవ్లా నాయక్, హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖర్, శ్రీధర్ పాణి, మల్లికార్జున, శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ రంజిత్ కుమార్, బాలకృష్ణలను జిల్లా ఎస్పీ గౌతమి శాలి అభినందించారు.

# డయేరియా పై కీనాటంపల్లెలో అవగాహన ర్యాలీ

యాదమరి , సూర్య వాస్తవం: యాదమరి మండల పరిధిలోని కీనాటంపల్లి గ్రామంలో బుధవారం డయేరియా పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డయేరియా బారిన ప్రజలు పడే అవకాశం ఉందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 30వ తేదీ వరకు డయేరియా పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. తాగునీటి కొళాయిలు విరిగిపోయి మురుగునీరు కలిసిపోవడం వర్షపు నీరు కుంటల్లో దోమలు పెరిగి వాటి వల్ల ఈ డయేరియా సోకుతుందన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం కావడంతో పాటు నిల్వ ఉంచిన ఆహారాన్ని భుజించడం ద్వారా కూడా డయేరియా బారిన పడతారని ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించి మండలంలో ఒక డయేరియా కేసు కూడా నమోదు కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి దిల్షాద్, మహిళా ఆరోగ్య కార్యకర్త అమ్ములు, ఆశా కార్యకర్త అంజలి, నర్సింగ్ ట్రైనింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.




Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
రాయలసీమ
కడప, అనంతపురం, చిత్తూరు

## భరోసా కల్పించిన యువ నాయకుడు ఈశ్వర్



పామిడి (సూర్య వాస్తవం ): గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ కుమారుడు. ఈశ్వర్ పామిడి మండలంలో ఉన్నటువంటి ఎగ్గువ తండా గ్రామంలో వాంతులు విరోచనాలు అయ్యి అనారోగ్యంగాతో ఉన్నందున మెరుగైన.వైద్యం కోసంవెళ్ళిన అక్కడ కూడా ఆమె వైద్యం చేస్తుండగా రేణు దేశాయ్ అక్కడికక్కడే మరణించారు వీరి తోపాటు అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ నాయక్ మరణించారు. విషయం తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ బుధవారం ఆ గ్రామంలో పర్యటించి వాళ్ళ కుటుంబాలకు భరోసా కల్పించడమే గాక గ్రామంలో ఈ. మంచినీటి.సమస్య ఉన్నందున వాంతులు విరోచనాలు జరగడం జరిగినది. సంబంధిత అధికారులు మాట్లాడి, త్వరలో ఇలా సమస్య రాకుండా చూస్తానని త్వరలో గ్రామానికి ఇటువంటి సమస్య రాకుండా చూస్తానని గ్రామస్తులతో ఈశ్వర్. హామీ ఇచ్చారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి రామాంజనేయులు నాయక్ రమేష్ నాయక్.పల్లె శ్రీనివాసులు. రవి.తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమృత నగర్ స్థలాలకు మౌలిక వసతులు కల్పించాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): అమృత నగర్ స్థలాలకు మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ కోరారు. బుధవారం ఆయన ఈ విషయమై స్థలాలు తీసుకున్న బాధితులతో పాటు ఎమ్మెల్యే ను కలిశారు. అనంతరం మాట్లాడుతూ 2008లో మరియు 2018లో దాదాపుగా 2500 మందికి స్థలాలు ఇవ్వడం జరిగింది దాదాపుగా 15 సంవత్సరాల కావస్తున్నా అక్కడ మౌలిక వసతులు కల్పించలేదని, అక్కడ కరెంటు మంచినీరు రోడ్లు హౌసింగ్ లోన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తమ సొంత డబ్బులు లక్షలు ఖర్చుపెట్టి బేసి మట్టాలు మరియు కొందరు స్లాబ్ లెవల్ వరకు వేసుకోవడం జరిగింది కానీ మౌలిక వసతులు లేవని వివరించారు. కాగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని, ఇప్పుడు ఎవరైనా ఇల్లును పూర్తి నిర్మించుకొని ఉంటే అటువంటి వారికి కరెంటు ఏర్పాటు చేయమని విద్యుత్ డి ఈ శ్రీనివాసరెడ్డికి ఫోన్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో హసీనా, పుష్పలత, నర్సింలు, పెంచల్ రెడ్డి, హరి, డివైఎఫ్ఐ నాయకుడు విశ్వనాథ్, చంటి, బాబు, మల్లిక, భాను, పార్వతి, గోవిందమ్మ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే అమృతం

### – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత

అనంతపురం, వైద్యం (సూర్య వాస్తవం) : తల్లిపాలు అమృతంతో సమానమని, అవే బిడ్డకు శ్రేష్టమని అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అన్నారు. అనంతపురంలోని పెద్దాస్పత్రిలో నర్సులకు బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టత అవగాహన అనే అంశంపై ఆమె మాట్లాడారు. నేటి యువతులు అందం పోతుందనే ఉద్దేశంతో పిల్లలకు చనుబాలు ఇవ్వకుండా డబ్బా పాలకు అలవాటు చేయడం దురదృష్టవకరమన్నారు. ఇది పెరిగే బిడ్డల ఎదుగుదల, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. తల్లిపాల విశిష్టతను ప్రతి తల్లి గుర్తించి, బిడ్డలకు పాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేసేలా చూడాలని కోరారు. గైనిక్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుచిత్ర, చిన్నపిల్లల డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ దిన్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, రజిని, ట్రైనింగ్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఐ.భాస్కర్ నాయక్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ హరిణి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుధ్యం పనులు మెరుగు పరచండి..!


## – మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్ – ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి




దువ్వూరు, సూర్య వాస్తవం : మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం పనులు మెరుగు పరచాలని,ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, జెడ్పిటిసి సభ్యులు మెరువ కృష్ణయ్య యాదవ్, మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్, ఎంపీడీవో ఎస్. సుగుణ శ్రీ ,తహసిల్దారు ఉమారాణి లు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావున అంటువ్యాధులు విజృంభించకుండా గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఎక్కడపడితే అక్కడ పిచ్చి మొక్కలను ఉంచకూడదని వారు తెలిపారు. అన్ని గ్రామాల్లో మంచినీటి ట్యాంకులలో వారానికి ఒకసారి ట్యాంకులను శుభ్రత చేసి, బ్లీచింగ్ పౌడర్ కలిపి మంచినీటి సరఫరా చేయాలని వారు తెలిపారు. దీనివలన డయోరియా రాకుండా నివారించవచ్చునని తెలిపారు. మధ్యాహ్న భోజనం పిల్లలకు మెను ప్రకారం అందించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుంచి లభించే విద్యాసామాగ్రిని అందాలని తెలిపారు. అలాగే , వ్యవసాయ, హార్టికల్చర్, విద్యుత్ శాఖ , త్రాగునీటి సమస్యపై, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య ,పశుసంవర్ధన శాఖ, ఐసిడిఎస్ వారి శాఖల గురించి సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షురాలు మాదం ప్రభావతి, ఈఓపిఆర్డి శివప్రసాద్ ,డిప్యూటీ తహసిల్దార్ ఖాన్, గృహ నిర్మాణ శాఖ డి ఈ పాండురంగారెడ్డి, వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి రామకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ వీరారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం ,ఎంఈఓ భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి ,సౌజన్య, ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్, వెలుగు ఏపిఎం శ్రీధర్, పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి.. సంబంధిత వార్డెన్ వంట మనిషిని సస్పెండ్ చేయాలి



కడప , సూర్య వాస్తవం : ముద్దనూరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ నందు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కారణం చేత 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలు కావడం జరిగింది దీనికి కారణమైనటువంటి హాస్టల్ వార్డెన్ వంట మనిషిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం ఎస్సీ హాస్టల్ నందు అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు కారణం వార్డెన్ నిర్లక్ష్యమే అని స్పష్టంగా అర్థం అవుతుందని అదేవిధంగా భోజనం సరిగ్గా చేయడం లేదని,వంట మనిషి ప్రసాదు విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాడని వార్డెన్ మనోహర్ దృష్టికి తెచ్చిన పట్టించుకోక పోవడం చేతనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. హాస్టల్లో విద్యార్థుల పర్యవేక్షణ పూర్తిగా లోపం కనబడుతుంది అన్నారు. కాబట్టి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వార్డెన్ మనోహర్ నీ వంట మనిషి ప్రసాద్ ని సస్పెండ్ డిమాండ్ చేస్తున్నామన్నారు. సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి సిద్ధార్థ రాయల్ మాట్లాడుతూ విద్యార్థులకు అస్వస్థతకు గురవడం బాధాకరమని ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన పౌష్టిక ఆహారం ఇవ్వడం లోపం కారణం చేత మిస్ బిల్లులు, ఇతర వాచ్మెన్ ట్యూటర్ వంటి పోస్టులు భర్తీ చేయకపోవడం చేత వార్డెన్లకు అధిక భారం అవుతుంది. దీని కారణం చేత గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోస్టులు భర్తీ కాకపోవడంతో అనేక రకాలుగా హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు గురయ్యారు. గత ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు చెల్లించకుండా పెండింగ్ పెట్టిందన్నారు. ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళకి పౌష్టికాహారం అందించే విధంగా ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ప్రభుత్వం ఆ విధంగా చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో డివైఎఫ్ఐ నాయకులుమహేష్ ఎస్ఎఫ్ఐ ముద్దనూరు మండల నాయకులు గణేష్ నవీన్ గోపాల్ రాజమోహన్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సుమంత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు నో చెబుదాం.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

## మాదక ద్రవ్యాల వల్ల భవిష్యత్తు అంధకారం : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి




అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) : యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు నో చెప్పి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి సూచించారు. నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, హిందూపురంలో చిన్న మార్కెట్ నుండి భారీ ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్న మార్కెట్ నుండి అన్ని కళాశాల పాఠశాల విద్యార్థుల చేత పోలీసులు అధికారులు ఏర్పాటు చేసిన ర్యాలీని జండా ఊపి ఎస్పీ ప్రారంభించారు. అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో యువతి యువకులను ఉద్దేశించి ఎస్పీ ప్రసంగించారు.. నేడు సమాజంలో యువతి యువకులు మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమంలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. పిల్లలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని,, అలాంటి మీరు మత్తు పదార్థాలకు బానిసలై భావితరాలను కోల్పోతున్నారన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కళలను బుగ్గిపాలు చేస్తున్నారని, డ్రగ్స్ వాడడం వల్ల, మైండ్ తో పాటు, ఆలోచించే శక్తిని కోల్పోతున్నడమే సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతు సంఘం నుండి దూరమవుతున్నారన్నారు. నేడు సంఘంలో పలువురు డ్రగ్స్ కు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాలపడుతు, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఎస్పీ తెలియజేశారు. దేశంలో ఎక్కడైనా రాష్ట్రాల అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువతపై ప్రధానమని, అందుకోసం ఎవరు డ్రగ్స్ జోలికి వెళ్లకూడదన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన విద్యార్థులపై ఎలాంటి కేసులు పెట్టమని కేవలం కౌన్సిలింగ్ మాత్రమే ఇస్తామని, కేవలం వీటిని విక్రయించే వారిపైనే ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకోవడమే కాక కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హెూం మంత్రి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో ఉన్నారని మనమందరం రూపుమాపే విధంగా ముందుకెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థులు తమ పాఠశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా కూడా ఉంచుతామన్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం గంజాయి స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహిస్తు , రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు., సమాజాన్ని కాపాడాల్సిన యువతి యువకులు ఈ డ్రగ్స్ అలవాటును విడి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నా ఎస్పీ సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు నో చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రుల కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో , ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఏ ఎస్ పి నాగభూషణం, సెబ్ ఏ ఈ ఎస్ , సుబ్రహ్మణ్యం, పెనుగొండ డిఎస్పి బాజీ జాన్ సైదా, సిఐలు శ్రీనివాసులు ,రియాజ్ అహ్మద్, శ్రీనివాసులు, ఎస్ఐలు, పట్టణవాసులు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన రాయచోటి ఆర్టీసీ డిపో ఎన్ ఏం యు నాయకులు



అన్నమయ్య, సూర్య వాస్తవం: రాయచోటి ఆర్టీసీ డిపో ఎన్ ఏం యు నాయకులు బుధవారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు ఎన్ ఏం యు అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసి గజమాల వేసి శాలువా కప్పి సత్కరించారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణ అంతర్జాతీయ దినోత్సవం




మైదుకూరు, సూర్య వాస్తవం : ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి) కడప, ఎన్ఎస్ఎస్ విభాగం వారు కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ యువత మాదకద్రవేల జోలికి వెళ్లకుండా, వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు దుర్వినియోగం లేని సమాజ నిర్మాణం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా యువతకు ఈ విషయాన్ని వివరించాలని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు శివరామకృష్ణ డాక్టర్ నాగరాజు డాక్టర్ లీల వర్ధిని, అధ్యాపకులు అధ్యాపకేతర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## ఛత్రపతి సాహు మహారాజ్ 150 వ జయంతి వేడుకలు

### – బీఎస్పీ జిల్లా అధ్యక్షులు డి ఎస్ జయరామ్



దువ్వూరు, సూర్య వాస్తవం : చత్రపతి సాహు మహారాజ్ 15వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు డిఎస్ జయరాం పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండల కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయం నందు భరతదేశ రిజర్వేషన్ల పితామహుడు, చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం బిఎస్పీ మహిళా అధ్యక్షురాలు యం.కుమారి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు జయరాం మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిగా బరోడా సంస్థానము నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువు కొరకు స్పాన్సర్ చేసిన చత్రపతి సాహు మహారాజ్ అని అన్నారు. భారత రాజ్యాంగ రచనలో పేద విద్యార్థులు చదువుకొనుటకు లండన్ తదితర దేశాలకు పోవుటకు ఆర్థిక రిజర్వేషన్ సాహు మహారాజ్ మొట్ట మొదటిసారిగా ప్రవేశపెట్టారు.అందుకు నేటికి విదేశీ విద్య అని పిలువబడుతూ పేద విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగారు అని అన్నారు.అందులో భాగంగా బాబా సాహెబ్ అంబెద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు వెంకట నారాయణ, కుమారి, జయకుమార్, గంగన్న, చెంద్రాయుడు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

### –అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్

అనంతపురం క్రైం సూర్య వాస్తవం: ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశాల మేరకు అనంతపురంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ నుండీ ప్రారంభమైన ఈ ర్యాలీ సుభాష్ రోడ్డు, సప్తగిరి సర్కిల్, వై జంక్షన్ ల మీదుగా జడ్పీ కార్యాలయం వరకు కొనసాగింది. మత్తు పదార్థాల జోలికెళ్లి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని డీఎస్పీ సూచించారు. డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపించడంలో ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ... యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకుని మంచి జీవితాన్ని నిర్మించుకోవాలని కోరారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డి, సెబ్ సి.ఐ యల్లయ్య మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



# సినిమా

## చందమామలో అందం, నదిలో సోయగం ఈ కోమలి రూపం..



12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ లో జన్మించింది ప్రగ్య జైస్వాల్. ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పూణే లోని సింబయాసిస్ లా స్కూల్లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. సింబయాసిస్ యూనివర్శిటీలో చదువుతున్న సమయంలో ఆమె వివిధ అందాల పోటీల్లో పాల్గొని విజయవంతమైన మోడల్గా మారింది. 2014లో కళ మరియు సాంస్కృతిక రంగంలో ఆమె సాధించిన విజయానికి సహజీవన సాంస్కృతిక పురస్కారాన్ని అందుకుంది. 2008లో ఆమె ఫెమినా మిస్ ఇండియా అందాల పోటీలో పాల్గొంది. అందాల పోటీ ఫెమినా మిస్ ఇండియా 2008 ద్వారా మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్ మరియు మిస్ ఫ్రెండ్ ఎర్త్ టైటిల్‌లను గెలుచుకుంది. కంచె చిత్రానికి 63వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూట్, ఉత్తమ మహిళా అరంగేట్రం (తెలుగు), సినీమా అవార్డ్స్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూ, 18వ ఉగాది పురస్కారాలు ఉత్తమ మహిళా అరంగేట్రం, జీ తెలుగు అప్సర అవార్డులు, జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఉత్తమ తొలి నటి అవార్డులు ఉందుకుంది. 2015లో మిర్చి లాంటి కుర్రాడు చిత్రంతో తెలుగు డెబ్యూ ఇచ్చిన ఈ బ్యూటీ... అదే ఏడాది వచ్చిన కంచె సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత తెలుగు ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయ జానకి నాయక, ఆచారి అమెరికా, అఖండ, సన్ అఫ్ ఇండియా చిత్రాల్లో నటించింది.

## హారర్ సినిమాలో రష్మిక మందన్న.. హీరో ఎవరంటే..

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ అలరిస్తుంది ఈ ముద్దుగ్గుమ్మ కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ చిన్నది తెలుగులో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. అలాగే మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అల్లు అర్జున్ సరసన నటించిన పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయింది. తెలుగు తో పాటు తమిళ్ లోనూ నటించింది ఈ చిన్నది. అక్కడ రెండు సినిమాలు చేసింది. కానీ ఆ రెండు సినిమాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. కార్తీతో సుల్తాన్, దళపతి విజయ్ తో వారసుడు సినిమాలు చేసింది. ఇక ఇప్పుడు బాలీవుడ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. బాలీవుడ్ లో ఇటీవలే యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకుంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఇప్పుడు సల్మాన్ ఖాన్ తో నటిస్తుంది ఈ బ్యూటీ. సల్మాన్ ఖాన్ , మురగదాస్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో రష్మిక హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో క్రేజీ మూవీలో నటిస్తుంది ఈ చిన్నది. రష్మిక హిందీలో హారర్ కామెడీ సినిమా చేయనుంది . దీనిపై బాలీవుడ్ లో ఓ వార్త హల్ చల్ చేసింది. హారర్ నేపథ్యంలో తెరకెక్కిన 'ముంజ్యా' చిత్రం ఇటీవల విడుదలై విజయాన్ని అందుకుంది. ఈ చిత్రానికి ఆదిత్య సర్పోథర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని దినేష్ విజన్ నిర్మిస్తున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి మరో సినిమా చేయనున్నారు. ఈ సినిమాలో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న కలిసి నటించనున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలోనే ఈ సినిమా కూడా ఉంటుందని తెలుస్తోంది. గతంలో ఆయుష్మాన్, దినేష్‌లు 'బాలా' చిత్రంలో కలిసి పనిచేశారు. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న తొలిసారి కలిసి నటిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇక రష్మిక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం 'పుష్ప 2' సినిమాతో బిజీగా ఉంది. ఈ సినిమాను ఆగస్ట్ 15న విడుదల చేయాలని భావించారు. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పనులు పూర్తి కాకపోవడంతో సినిమా విడుదల తేదీని వాయిదా వేశారు. అలాగే రష్మిక మరికొన్ని సినిమాలతో బిజీగా ఉంది.



# ఆరోగ్యం

## ఈ 3 ఆయిల్స్ కలిపి మసాజ్ చేస్తే జుట్టు త్వరగా పెరుగుతుంది..





కొన్ని సార్లు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జుట్టు రాలడం తగ్గట్లేదని చాలా మంది కంప్లైంట్ చేస్తుంటారు. ఈ సమస్యని తగ్గించుకునేందుకు ఎన్నో ట్రై చేస్తుంటారు. అయితే, అందులో ఆయిల్ మసాజ్ కూడా ఒకటి. ఆయిల్ మసాజ్ అనేది జుట్టు ఆరోగ్యానికి చాలా హెల్ప్ చేస్తుంది. జుట్టు పెరగడానికి హెల్ప్ చేస్తుంది. ఇందుకోసం ఆముదం, కొబ్బరినూనె, విటమిన్ ఇ ఆయిల్ అవసరం. ఆముదంలో జుట్టు పెరుగదలకి ఉపయోగపడే రిసినోలిక్ యాసిడ్, ఒమేగా 6 ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి తలకి రక్తప్రసరణని స్పీడప్ చేస్తాయి. దీంతో జుట్టు పెరుగుదల బావుంటుంది. స్కాల్ప్‌ని పోషించడానికి, అవసరమైన పోషకాల సాయంతో మూలాలని బలంగా తయారు చేస్తుంది. విటమిన్ ఇ ఆయిల్ కూడా డ్రై హెయిర్‌ని మృదువుగా మారుస్తుంది. అదే విధంగా, జుట్టుకి బలాన్ని ఇస్తుంది. ఇది జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. విటమిన్ ఇ ఆయిల్ జుట్టుపై సహజమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. జుట్టు పొడిబారడాన్ని తగ్గించి జుట్టు రాలడాన్ని దూరం చేస్తుంది. కొబ్బరినూనె కూడా జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది జుట్టుకి అప్లై చేయడం వల్ల చాలా మంచిది. ఇందుకోసం ఆర్గానిక్ కొబ్బరినూనెని వాడాలి. ప్రాసెస్డ్ చేయని కొబ్బరినూనెలో ఎక్కువగా మంచి గుణాలు ఉంటాయి. కాబట్టి, ఈ నూనెతో మసాజ్ చేయండి. ముందుగానే కొబ్బరినూనెని వేడి చేయాలి. కొబ్బరినూనెలో పావు వంతు ఆముదం, కొద్దిగా విటమిన్ ఈ ఆయిల్ కలపండి. ఆముదం, విటమిన్ ఇ ఆయిల్ వేడిచేయొద్దు. వేడి చేస్తే అందులోని గుణాలు తగ్గిపోతాయి. ఈ నూనెతో జుట్టుకి మసాజ్ చేయండి. దీని వల్ల జుట్టు పెరగడం, రాలిపోవడం తగ్గుతుంది.

## ఫేషియల్ హెయిర్ దూరమవ్వాలంటే బియ్యంపిండితో ప్యాక్ వేయండిలా..

ముఖం, శరీరంపై పెరిగిన జుట్టు చూడ్డానికి కొన్నిసార్లు ఇబ్బందిగా ఉంటుంది. దీనిని క్లీన్ చేసుకోవడానికి చాలా మంది ఫేస్ రేజర్స్, వ్యాక్సింగ్ వంటివి ట్రై చేస్తారు. అయితే, వీటిని వాడడం వల్ల స్కిన్ ఇరిటేషన్ వస్తుంది. దీంతో నొప్పి ఇబ్బందిగా ఉంటుంది. కానీ, ఈ సమస్యని దూరం చేసేందుకు ఓ చక్కని ప్యాక్ ఉంది. దీనిని ఎలా చేయాలి. ఏయే పదార్థాలు కావాలో తెలుసుకోండి. బియ్యంపిండి మంచి స్క్రబ్. అది సహజంగానే ఎన్నో చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఇందులోని విటమిన్స్, పోషకాలు చర్మానికి మేలు చేస్తాయి. బియ్యం పిండితో ఫేస్ మాస్క్‌ని తయారు చేయొచ్చు. దీని వల్ల చర్మంపై ఉన్న మృతకణాలు తొలగి ముఖంపై ఉండే వెంట్రుకలు దూరమవుతాయి. హెయిర్ రిమూవల్ చేసే గుణాలు పసుపులో ఎక్కువగా ఉంటాయి. ఇందులో బ్లీచింగ్ గుణాలు కూడా ఉంటాయి. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మంపై ఉన్న గాయాలు, మచ్చల్ని దూరం చేస్తాయి. అంతేకాకుండా వెంట్రుకలని దూరం చేస్తాయి. కాబట్టి, దీనిని చాలా మంది ఫేస్‌ప్యాక్స్‌లో వాడతారు. నిమ్మరసంలో కూడా బ్లీచింగ్ గుణాలు ఉంటాయి. ఇది ముఖంపై ఉండే వెంట్రుకలని దూరం చేస్తుంది. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ చర్మానికి మేలు చేస్తుంది. ఇందులోని విటమిన్స్ కారణంగా దీనిని చాలా ఫేస్‌ప్యాక్స్‌లో వాడతారు. ముందుగా ఇందుకోసం ఓ గిన్నెలో కొద్దిగా బియ్యంపిండి, మరికొద్దిగా పసుపు, నిమ్మరసం వేసి పేస్ట్‌లా కలుపుతారు. కావాలంటే కొద్దిగా రోజ్‌వాటర్ కూడా వేయండి. దీనిని ప్యాక్‌లా చేసి ముఖానికి రాస్తారు. తర్వాత నెమ్మదిగా మసాజ్ చేయండి. ఆరిపోయిన తర్వాత క్లీన్ చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే మంచిది.



# క్రీడలు

## 'ఫేక్ ఇన్‌జూరీ' ఆరోపణలు.. గుల్బాదిన్‌పై చర్యలు ఉంటాయా?



టీ20 ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్ తొలిసారి సెమీస్‌కు దూసుకొచ్చింది. సూపర్-8 స్టేజ్‌లో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్‌ను ఓడించి నాకౌట్ బెర్తును ఖాయం చేసుకుంది. అయితే, బంగ్లాదేశ్‌తో పోరు సందర్భంగా అఫ్గాన్ ఆటగాడు గుల్బాదిన్ నైబ్ తొడ కండరాలు తిమ్మిరి ఎక్కినట్లు ఒక్కసారిగా కింద పడిపోయాడు. ఆ తర్వాత తమ జట్టు విజయం సాధించిన సంబరాల్లో మాత్రం యాక్టివ్‌గా ఉండటం గమనార్హం. అయితే, మ్యాచ్‌ను ఆలస్యం చేసేందుకు అతడు 'ఫేక్ ఇన్‌జూరీ' డ్రామా ఆడాడని.. నెట్టింట విపరీతంగా ట్రోలింగ్ వచ్చింది. కొందరు మాజీలు కూడా అతడిది 'ఆస్కార్' యాక్టింగ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. దానికి గుల్బాదిన్ కూడా సమాధానం ఇచ్చాడు. ఒకవేళ గాయం నిజం కాదని తేలితే మాత్రం అతడిపై ఐసీసీ బ్యాన్ విధించే అవకాశం లేకపోలేదు. మరి ఈ రూల్స్ ఎలా ఉన్నాయనేది చూద్దాం.. దురుద్దేశంతో కావాలనే సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తే ఆర్టికల్ 2.10.7 లెవల్ 1 లేదా 2 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ భావిస్తుంది. ఉల్లంఘన నిజమని తేలితే మ్యాచ్ ఫీజ్‌లో 100 శాతంతోపాటు రెండు డీ మెరిట్ పాయింట్లను జరిమానాగా విధిస్తుంది. ఒక ఏడాదిలో ప్లేయర్ ఖాతాలో నాలుగు డీమెరిట్ పాయింట్లు ఉంటే ఒక టెస్టు లేదా రెండు వన్డేలు లేదా రెండు టీ20ల నుంచి వేటు పడుతుంది. వీటికి అదనంగా బౌలర్ లేదా ఫీల్డర్ ఇలా ఫేక్ ఇన్‌జూరీ అని సమయాన్ని వృథా చేసినప్పుడు ఆర్టికల్ 41.9 ప్రకారం.. ప్రత్యర్థి జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీ రూపంలో ఇస్తారు. ఫీల్డ్ అంపైర్‌దే తుది నిర్ణయం ఉంటుంది. అయితే, బంగ్లా-అఫ్గాన్ మ్యాచ్‌లో ఇలా జరగలేదు. సోషల్ మీడియాలో అతడిపై విమర్శలు వచ్చినప్పటికీ.. ఐసీసీకి మాత్రం అధికారికంగా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. మ్యాచ్ రిఫరీ కూడా దీనిపై ఇప్పటికైతే విచారణ చేపట్టాలని అడగలేదని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో మ్యాచ్‌ను కాసేపు ఆపుదామనే ఉద్దేశంతో గుల్బాదిన్ ఇలా చేయడం సరైంది కాదని క్రికెట్ వ్యాఖ్యాత, మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ తెలిపాడు. "కోచ్ నుంచి సందేశం వచ్చింది. కాసేపటికే ఫస్ట్‌స్లిప్‌లో ఉన్న గుల్బాదిన్ అవసరం లేకపోయినా మైదానంలో పడిపోయాడు. ఇదెంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు" అని డౌల్ వ్యాఖ్యానించాడు. మ్యాచ్ వ్యాఖ్యాతగా కూడా అద్భుతమైన యాక్టింగ్ అంటూ పోస్టు చేసిన సంగతి తెలిసిందే.

## అప్పటిలా కాదు.. ఈసారి టీమ్‌ఇండియాదే విజయం

టీ20 ప్రపంచకప్ తుది అంకానికి చేరుకుంది. సెమీస్ పోరులో తలపడేందుకు నాలుగు జట్లు సిద్ధమయ్యాయి. గురువారం రెండో సెమీస్‌లో ఇంగ్లాండ్‌ను టీమ్‌ఇండియా ఢీకొననుంది. 2022లో ఇంగ్లిష్ టీమ్‌పై ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని.. ఐసీసీ ట్రోఫీల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలనిప్రతీ భారతీయ అభిమాని కోరుకుంటున్నాడు. అందుకు తగ్గట్లే రోహిత్ సేన ఓటమే ఎరగకుండా.. ఈ టోర్నీలో సెమీస్ వరకు దూసుకొచ్చింది. ఈ టోర్నీలో పటిష్ఠమైన స్థితిలో ఉన్న టీమ్‌ఇండియానే ఫేవరేట్‌గా కనిపిస్తోందని.. అయితే ఇంగ్లాండ్‌ను తక్కువగా అంచనా వేయకూడదని పలువురు అంటున్నారు. ఈనేపథ్యంలో ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ పాల్ కాలింగ్‌వుడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో మాదిరిగా భారత్ ఈసారి ఓడిపోదని విశ్వాసం వ్యక్తంచేశాడు. "ఎంతో గొప్పగా ఉన్న ఇండియా టీమ్ ప్రత్యేకంగా కనిపిస్తోంది. ముఖ్యంగా బుమ్రా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫిట్‌నెస్, కచ్చితత్వం, పేస్, అత్యంత నైపుణ్యంతో బంతులు సంధిస్తున్నాడు. అతడి బంతులను ఎదుర్కొనేందుకు ఏ జట్టు వద్దా సమాధానాలు లేవు. పొట్టి ఫార్మాట్‌లో అతడు వేసే 24 బంతులు జట్టు విజయంలో కీలకమవుతాయి. కఠిన పరిస్థితులు ఉన్న అమెరికాలాంటి పిచ్‌లపై కూడా రోహిత్ సేన ఎంతో ఆత్మవిశ్వాసంతో ఆడింది. ఇక ఆ జట్టు సారథి రోహిత్.. ఆసీస్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్‌తో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. నిజాయతీగా చెప్పాలంటే.. ఈసారి టీమ్‌ఇండియా ఓడిపోదనే నేను అనుకుంటున్నాను. ఆ జట్టును ఓడించాలంటే ఇంగ్లాండ్ అసాధారణ రీతిలో పోరాడాల్సి ఉంటుంది" అని విశ్లేషించాడు. ఇంగ్లాండ్ నాకౌట్ దశలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, భయం లేకుండా ఆడుతుందని కాలింగ్‌వుడ్ పేర్కొన్నాడు. 'సారథి బట్లర్ గొప్ప పామ్‌లో ఎంతో ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నాడు. జట్టు డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం కూడా ఎంతో సానుకూలంగా ఉంది. ఇరు జట్లు ఎంతో దూకుడుగా బరిలోకి దిగుతాయి. ఈనేపథ్యంలో పిచ్ కీలకమవుతుంది. ఇలాంటి ఫ్లాట్ పిచ్‌పై ఇంగ్లాండ్‌దే పైచేయి అయినప్పటికీ.. స్లో, టర్నింగ్ పిచ్ భారత్‌కు అనుకూలంగా ఉంటుంది" అని వివరించాడు. 2022 పొట్టి ప్రపంచకప్ సెమీస్‌లో టీమ్‌ఇండియా.. ఇంగ్లాండ్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసింది. 10 వికెట్ల తేడాతో ఇంగ్లిష్ సేన ఘన విజయం సాధించింది. ఆ ఓటమిని మరచిపోవడం అంత ఈజీ కాదు. ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఇప్పుడు భారత్‌కి వచ్చింది.









IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR,
ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.